# నినాదం
ఆదివారం 23 నవంబర్ 2025
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


# హుజురాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం**

**రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ**

**గతంలో కంటే మెరుగ్గా ఇందిరమ్మ చీరల పంపిణీ**

**ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కేటీఆర్‌కు భయం పట్టుకుంది**

**కౌశిక్ రెడ్డే పెద్ద లంగా అభివృద్ధిపై చర్చకు సిద్ధమా**

**మీడియా సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్...**





**జమ్మికుంట, నవంబర్ 22 (నినాదం):** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తీర్పు తెలంగాణ పల్లెల్లో మరోసారి రాబోతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం నాడు హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతానికంటే భిన్నంగా ఈసారి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టామని దాంట్లో భాగంగా 18ఏళ్ళు నిండిన ఆడబిడ్డలందరికీ ఇందిరా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరలు పంపిణీ చేస్తున్నామని,వాటిని తీసుకున్న మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఇలాంటి నాణ్యమైన చీరలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినట్టుగా బడ్జెట్ కి అనుగుణంగా నిధులు ఒక్కో రంగానికి కేటాయిస్తున్నామని దాంట్లో భాగంగానే శుక్రవారం నాడు సన్నవడ్లు పండించిన రైతులకి బోనస్ కోసం 200 కోట్ల నిధులు విడుదల చేశామని ఇది రైతు ప్రభుత్వం అని మరోసారి రుజువైందని అన్నారు.దాంతోపాటు మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్ ధరపై సబ్సిడీ కోసం 60కోట్ల నిధులు,ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం 220 కోట్ల నిధులు మంజూరు చేశామని మొత్తంగా 480 కోట్ల నిధులు మంజూరు చేశామని అన్నారు.

**నియోజకవర్గం పరువు తీస్తున్న ఎమ్మెల్యే...**

కౌశిక్ రెడ్డి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని నోటికి వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.కేసీఆర్ ఇంట్లోకెళ్లి,కౌశిక్ రెడ్డి ఇంట్లోకెళ్లి చెక్కులు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచే క్రమంలో ప్రోటోకాల్ గురించి నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి,సీఎం రేవంత్ రెడ్డి బొమ్మ లేకుండా పంచడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు? సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే ఫోటో పెట్టడానికి కూడా వెనుకడుగు వేస్తున్నాడని అన్నారు.మాట్లాడితే కేసులు పెడుతున్నారని చెప్పే కౌశిక్ రెడ్డి తనపై ఉన్న కేసులు ఏ రకంగా పెట్టారో ఆలోచించుకోవాలని, అధికారులను బెదిరించడం,మీడియా వారిని కొట్టడం,గవర్నర్ ని తిట్టడం,పోలీస్ స్టేషన్ పై బాంబులేస్తా అని బెదిరించడం,ఇసుక వ్యాపారులను బెదిరించడం,క్వారీ వ్యాపారిని బెదిరించడం ఇలాంటి చర్యల వల్ల పోలీసులు చట్టప్రకారంగా కేసులు చేస్తున్నారని అన్నారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే అంటే ఛీ కౌశిక్ రెడ్డా మీ ఎమ్మెల్యే అనే స్థాయికి తీసుకువచ్చావని జనం అనుకుంటున్నారని అన్నారు.ఇకనైన ప్రజలకు సేవ చేయాలని కోరారు.

**లొట్టపీసు కేసులో కేటీఆర్‌కు ఎందుకంత భయం..**

కేసుల విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని పైకి కేసులంటే భయం లేదు అని చెప్తూనే లోలోపల తెగ హైరానా పడుతున్నారని,ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో ప్రభుత్వ అనుమతి లేకుండా క్యాబినెట్ నిర్ణయం లేకుండా సొంతంగా 50 కోట్ల పైచిలుకు ధనాన్ని పంపడం చట్టవిరుద్ధం కాదా అని ప్రశ్నించారు.ఇదే కేసులో కేటీఆర్ విచారణకు హాజరైనప్పుడు లొట్టపీస్ అని అభివర్ణించాడని ఇప్పుడు గవర్నర్ కేసుకు అనుమతిస్తే ఎందుకు భయపడుతున్నారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు స్కీముల పేరిట అతిపెద్ద స్కాములు చేశారని వాటి స్కాములు ఒక్కొక్కటిగా బయటపడుతుంటే ఇప్పుడు భయపడుతున్నారని అన్నారు.

**బండి,ఈటెల అభివృద్ధికి సహకరించండి..**

బీజేపీ నాయకులు బండి సంజయ్,ఈటెల రాజేందర్ ఒకరినొకరు మాట్లాడుకోవడం కాదని హుజూరాబాద్ అభివృద్ధికి సహకరించాలని ప్రణవ్ కోరారు.రైతుల విషయంలో బీజేపీ మొసలి కన్నీరు కారుస్తున్నారని చిత్తశుద్ధి ఉన్న పార్టీగా బోనస్ ఇచ్చామని అన్నారు.ఇద్దరు ఎంపీలుగా ఉండి హుజూరాబాద్ అభివృద్ధికి ఏం చేశారో తెలుపాలని, మతం పేరు చెప్పి రాజకీయాలు చేయడం కాదని దేవుడంటే అందరికి భక్తి అని అన్నారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గం,సుమారు 100 మంది ఎంపీలు మద్దతు పలుకగా ఇక్కడున్న 8 మంది బీజేపీ ఎంపీ లు మాత్రం సహకరించట్లేదని అన్నారు.ఇది బీజేపీ పార్టీకి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు.

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం**

ప్రజా ఆశీర్వాదం కాంగ్రెస్ వైపు ఉంది.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ పల్లెల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు.గ్రామాల్లో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు,సన్న బియ్యం,రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్,9 వేల కోట్ల రైతు భరోసా,ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు,అభివృద్ధి పథకాలు ప్రజా ఆశీర్వాదం పొందాయి అన్నారు.గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకున్న మహిళల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని ఇది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందని అన్నారు.కార్యకర్తలందరూ సమష్టిగా పనిచేసి హుజూరాబాద్ నుండి అధిక సర్పంచ్ స్థానాలు గెలిచేలా కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.



## ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవం..

**నాగర్కర్నూల్ ప్రతినిధి నవంబర్ 21 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మత్స్య పరిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణ అధ్యక్షుడు బచ్చలి వెంకటయ్య మత్స్యకారుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల నాగర్కర్నూల్ మండల అధ్యక్షుడు గుళ్ళ హరికృష్ణ మాట్లాడుతూ. ప్రపంచ మత్స్య దినోత్సవం నవంబర్ 21న ప్రతిఏట జరుపుకోవడం జరుగుతుందని మత్స్యకారుల సంఘీభావాన్ని చేపల పెంపక దారుల కృషిని ఈరోజు గుర్తిస్తుందని అన్నారు సముద్ర పర్యావరణ వ్యవస్థల ప్రాముఖ్యత మత్స్య వనరులు స్థిరమైన నిలువలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ముదిరాజులను బిసి-డి నుండి బీసీ ఏల కు మార్చేందుకు ముదిరాజ్ బిడ్డలందరూ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఇందుకోసం అందరం కలిసికట్టుగా ఉంటూ పోరాడుతూ సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తవిటి నిరంజన్ గౌడుగు సహదేవుడు తెప్ప రుద్రయ్య ఆఫీస యాదయ్య తవిటి నరసింహ గున్నమోరి నరసింహ బచ్చలి వెంకటస్వామి కొండమోని రాజు కరుణాకర్ శివ శ్రీశైలం కురుమయ్య పర్వతాలు రాజు తేప్పబాబు శోభన్ నంద మురళి అంజి అర్జున్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.



## మడిపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ!

**ప్రతి మహిళను గౌరవించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

**చీరల పంపిణీ సందర్భంగా కాంగ్రెస్ నేతల వ్యాఖ్య**

**జమ్మికుంట, నవంబర్ 22 (నినాదం):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ప్రతి మహిళ సగౌరవంగా జీవించాలనే ఉద్దేశంతో ఇందిర మహిళా శక్తి ఆధ్వర్యంలో ప్రతి మహిళకు నాణ్యమైన ఇందిరమ్మ చీరల పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగింది, దీనిలో భాగంగా శనివారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివారెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సదానందం ఆధ్వర్యంలో స్వశక్తి మహిళా సంఘాల సభ్యురాళ్లకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంటేనే ప్రజా సంక్షేమం కోసం ఆలోచన చేసి ప్రతి పనిలో నాణ్యతను చూపించి ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తుందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అంజిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులుమ్యాకమల్ల అశోక్,స్వశక్తి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.




## చోరీల పట్ల ప్రయాణికులకు అవగాహన కల్పించిన పోలీసులు

**కల్వకుర్తి నవంబర్ 22 (నినాదం):** ప్రయాణ సమయంలో అపరిచిత వ్యక్తులతో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున ప్రయాణికుల వస్తువులు మొబైల్ ఫోన్లు చోరీకి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోరీల పట్ల ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రయాణికులు బస్సులను ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు తమ విలువైన వస్తువులు,బంగారు ఆభరణాలు,డబ్బులు చోరీకి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. బస్టాండ్ ఆవరణలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సై మాధవరెడ్డి,రెండవ ఎస్సై రాజశేఖర్,పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.



## చెక్ డాం ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు

**జమ్మికుంట, నవంబర్ 22 (నినాదం)** కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చెందిన పాలకుర్తి రవి ఇరిగేషన్ శాఖలో ఉప కార్యనిర్వహణ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్నారు. జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామ శివారులో గల మానేరు వాగుపై గల చెక్ డ్యామును శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం వల్ల 90 మీటర్ల వరకు చెక్ డాం పూర్తిగా ధ్వంసం అయ్యిందని పేర్కొన్నారు. దీనివలన దాదాపు 100 ఎకరాలకు పైగా సాగు జరుగుతుందని ధ్వంసం చేసిన దాని విలువ సుమారు మూడు కోట్ల రూపాయల వరకు ఉంటుందని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.




## పార్కిన్సన్ వ్యాధిని తొలి దశలోనే నయం చేయొచ్చు

**యశోద హాస్పిటల్ వైద్యులు డా.బర్గోహైన్**

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 22 (నినాదం):** పార్కిన్సన్ వ్యాధిని తొలి దశలో మందుల ద్వారా నయం చేయవచ్చని, వ్యాధి ముదిరితే డీప్ బ్రెయిన్ స్టిములేషన్ అనే శస్త్ర చికిత్స ద్వారా నియంత్రించవచ్చని యశోద ఆసుపత్రి వైద్యులు డా.బర్గోహైన్ తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిబిఎస్ ద్వారా రోగుల జీవితం మెరుగుపడుతుందన్నారు. పార్కిన్సన్ వ్యాధి అనేది ఒక ప్రగతిశీల మెదడు వ్యాధి అని ఇది లక్షలాదిమందిని ప్రభావితం చేస్తుందన్నారు. భారతదేశంలో పార్కిన్సన్ వ్యాధి యొక్క వ్యాప్తి ప్రతి లక్ష జనాభాకు 15 నుండి 43 కేసుల మధ్య ఉంటుందని అంచనా వేశారు. జీవన దీర్ఘత్వం పెరుగుతుండడంతో పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. డిబిఎస్ ద్వారా దీర్ఘకాలిక వ్యాధులైన రక్తపోటు, మధుమేహం లాంటి వ్యాధులను అరికట్ట వచ్చాన్నారు. డిబిఎస్ మెదడులో రెండు వైపులా చికిత్స చేయగలదని, ఇది రెండు అవయవాలపై ప్రభావం చూపే రోగులకు లాభదాయకమన్నారు. ఈ సమావేశంలో వైద్యులు ప్రసాద్, రుక్మిణి పాల్గొన్నారు.

## రైతును రాజు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం**

**పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే భూపతిరెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 22 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో రైతులను రాజు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. డిచ్ పల్లి మండలంలోని బర్దిపూర్, ధర్మారం నడిపల్లి గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. శనివారం రోజు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయం దండగ, సన్న వడ్లను వేయరాదని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతులు అభివృద్ధి చేసి, రైతును రాజు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ప్రారంభించారు. రాంపూర్ గ్రామానికి ఇప్పటివరకు 12 కోట్ల నిధులు కేటాయించానని, పనులు కూడా చివరి దశలో అన్న గుర్తు చేశారు. ఆరేపల్లి గ్రామంలో అంగన్వాడి భవననికి శంకుస్థాపన చేసి, బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలు లోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రేషన్ కార్డులు ఉచిత సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా శక్తి క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు, బస్సులు, వంటివి ఇచ్చామని అన్నారు. మహిళా సంఘాలు సిండికేట్ గా ఏర్పడి బస్సులను కొని ఆర్టీసీకి అద్దెకి ఇస్తే, నెల నెల డబ్బులు వస్తాయని ఆయన అన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, బోనస్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని అన్నారు. మొన్న జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజెపి టిఆర్ఎస్ రెండు కలిసి పని చేశాయని, కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి కుట్ర పన్నాయని అన్నారు. ప్రజలు మాత్రం కాంగ్రెస్ వైపే ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించారాని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా, ఎంపిటిసిగా,జడ్పీటీసీగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించిన అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను, సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేయడం జరిగింది. అలాగే బర్దిపూర్ ధర్మారం నడిపల్లి గ్రామాలకు ఆరోగ్య సబ్ సెంటర్లు ఉ ఒడడంవల్ల గర్భిణీలకు, వృద్ధులకు, రోగగ్రస్తులకు వెనువెంటనే చికిత్స ఉ ంటుందని తెలిపారు. సరైన సమయంలో వైద్యం అందుతుందని, అలాగే ఇక్కడ ఆధునిక సదుపాయాలతో పాటు ల్యాబ్ కూడా ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఫామ్ హా స్ కి పరిమితం అయిందని, కేటీఆర్ ను త్వరలో జైలుకు పంపడం ఖాయమని అన్నారు. కెసిఆర్ వారి కుటుంబం తెలంగాణను ఒకటి దొంగల దోచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలసాని శ్రీనివాస్, అమృతపూర్ గంగాధర్, కంచెటి గంగాధర్, సామ్ సన్, వాసు బాబు, ఈగ నారాయణ రెడ్డి, సతీష్ రెడ్డి, భాస్కర్,సొసైటీ చైర్మన్లు డైరెక్టర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ జూనియర్ సివిల్ కోర్టు తరలింపును ప్రభుత్వం విరమించుకోవాలి

**హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయ ఏఓకు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు**






**హుస్నాబాద్, నవంబర్ 22(నినాదం):** హుస్నాబాద్ పట్టణంలోని ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ కోర్టు (న్యాయస్థానాన్ని) ప్రస్తుత స్థలం నుంచి మండలంలోని అటవీ ప్రాంతంలో నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదించగా, జూనియర్ సివిల్ కోర్టును తరలింపు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు బీజేపీ నాయకులతో కలిసి ఆర్డీవో కార్యాలయ ఏఓ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయస్థానాన్ని మండలంలోని వేరే చోటుకు తరలించాలని, ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. కోర్టు తరలింపు విషయాన్ని బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ తీవ్రంగా వ్యతిరేకేస్తుంది. గత ఎన్నో ఎండ్లుగా హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు అందుబాటులో ప్రస్తుత కోర్టు ఉందని, కోర్టును వేరే చోటుకు తరలించి, కొత్త నిర్మాణం చేయడం తగదని, ప్రజావసరాల దృష్ట్యా కోర్టును తరలించవద్దని డిమాండ్ చేశారు. హుస్నాబాద్ పట్టణంలోని ప్రస్తుత కోర్టు స్థలం 1.33 గుంటలు విశాలమైన స్థలం ఉంది. కానీ ప్రభుత్వం సబ్ కోర్టు మంజూరు అయితే మండల శివారులోని అటవీ ప్రాంతంలో స్థల పరిశీలన చేయడం హుస్నాబాద్ ప్రాంత న్యాయవాదులు, ప్రజలు, కక్షిదారలు ఇబ్బందులుపడి, రవాణా సౌకర్యాలు, వ్యయప్రయాసలు, దూరభారం ఉండే ఆస్కారం ఉంది. సిద్ధిపేట జిల్లా కోర్టు 27 గుంటల స్థలం, హుజూరాబాద్ కోర్టు 30 గుంటల స్థలంలో పట్టణంలోని నడిబొడ్డున తక్కువ స్థలంలో ఉన్నాయి. అక్కడ అద్భుతమైన అభివృద్ధి జరిగింది. హుస్నాబాద్ పట్టణంలోని కోర్టు వద్ద ఇప్పుడుప్పుడే అభివృద్ధి జరుగుతుంది. ఒక్కవేల సబ్ కోర్టు మంజూరైన ఇప్పుడు ఉన్న స్థలంలోనే అద్భుతమైన నిర్మాణం చేపట్టవచ్చు, ప్రజా అభిప్రాయం, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని హుస్నాబాద్ కోర్టు తరలింపు విషయాన్ని విరమించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని, ప్రభుత్వాన్ని బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ డిమాండ్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ మండల మాజీ అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి, హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, ఆశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్, లకవాత్ శారద నాయకులు బీసా శ్రీకాంత్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రోత్సాహం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ**

**కల్వకుర్తి నవంబర్ 22 (నినాదం):** మహిళల సాధికారతకు రేవంత్ సర్కార్ పెద్దపీట వేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని మహిళా సమైక్య భవనంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహిస్తుందని అన్నారు. పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ మహిళల సంక్షేమ అభివృద్ధిని విస్మరించిందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల సంక్షేమ అభివృద్ధిని కాంక్షిస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ ఏనాడు మహిళలను పట్టించుకోలేదని నేడు ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక చౌకబారు రాజకీయాలు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీఓ ఎంపీ జనార్దన్ రెడ్డి,తహసిల్దార్ ఇబ్రహీం, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ జెడ్పీటీసీ అశోక్ రెడ్డి, కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,ఎస్సీ,ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు షేక్ ఏజాస్,గోరటి శ్రీనివాసులు,కుర్మిద్ద మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, యువ నాయకులు సంతుయాదవ్, హరికృష్ణ, పడకంటి వెంకటేష్,దున్న సురేష్,లతో పాటు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

